01ATP02F_01ATP02F.qxd 02-04-2026 PM 11:13 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 03 ఏప్రిల్ 2026 పేజీలు : 04

శ్రీవారి బ్రహ్మోత్సవాల అనంతరం క్షేత్ర అభివృద్ధిపై దృష్టి..!

రథం చక్రాలను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

శుభ్రం చేసిన కోనేరును పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

-ఇబ్బందులు తలెత్తకుండా పాత రథాన్ని మరమ్మతులు చేయించండి

-లక్ష్మినరసింహస్వామి ఆలయ సందర్శనలో మంత్రి పయ్యావుల కేశవ్

-పెన్నహోబిళ క్షేత్రం అభివృద్ధిపై మంత్రి విస్తృత పర్యటన

ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత క్షేత్రం అభివృద్ధికి ఏం చేయాలన్న విషయమై దృష్టి కేంద్రీకరిదాద్దమని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం ఆయన ఉరవకొండ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేతం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. మంత్రి ఆలయానికి చేరుకోగానే దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా అధికారి గంజి మల్లికార్జున ప్రసాద్, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు ఆధ్వర్యంలో అర్చకులు మేళతాళాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంత్రి లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించగా అర్చకులు వేద ఆశీర్వాదం పలికి ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ ఆలయం కింది వైపున పాత రథాన్ని, ఇటీవలి కాలంలో శుభ్రం చేసిన కోనేర్లు, ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులతో మాట్లాడుతూ మే నెలలో జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. రథం మరమ్మతులు జాగ్రత్తగా చేయించాలని, తాగునీరు, విద్యుత్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. బ్రహ్మోత్సవాల అనంతరం క్షేత్ర అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకె వెళదామంటూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వన్నూరుస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్, ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, టీడీపీ నాయకులు శ్రీధర్‌చౌదరి, మోపిడి గోవిందు, యర్రగుంట్ల వెంకటేష్, ప్యాపిలి నాగేంద్ర, పి.రాజేష్, పెద్దముష్టూరు బోస్, పి.నిరంజన్‌గౌడ్, సూరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె పాలనతో పట్టు తప్పేనా..!

– ప్రజలకు ప్రభుత్వానికి వారధి కరువు

– ఎన్నికలు జాప్యం జరిగితే ఇబ్బందులే

రొళ్ల ఏప్రిల్2(ప్రభాతవార్త):

ఈ నెల రెండో తేదీతో ప్రస్తుత సర్పంచుల పదవీ కాలం ముగిసింది. ఇప్పటి వరకు పల్లెల్లో ఏవైనా సమస్య ఉంటే వార్డు సభ్యులు, సర్పంచులకు ప్రజలు విన్నవించుకునే వారు. వారు కూడా అదే గ్రామానికి చెందిన వారు కావడంతో సమస్యపై అవగాహన ఉండి పరిష్కారానికి కృషి చేసేవారు.ఇప్పుడు ఇలా కాదు.ఆయా గ్రామాలతో ఎటువంటి సంబంధ లేని ప్రత్యేక అధికారులు పల్లెపాలనను కొనసాగించాల్సి వస్తుంది.ప్రజా ప్రతినిధుల పదవీ కాలం ముగియడంతో మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల బాటలోనే ఇప్పుడు గ్రామ పంచాయతీలు కూడా ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లేందుకు సిద్ధమయ్యాయి. గతంలో 2021 ఫిబ్రవరిలో పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి.అప్పట్లో ఫలితాలు వెల్లడైన వెంటనే సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు.అయినా సాంకేతిక కారణాలతో వారి పదవీ కాలం ఏప్రిల్ రెండో నుంచి లెక్కించబడటంతో గురువారం వరకు వారి పాలన సాగింది. ఇప్పుడు సర్పంచులు మాజీలుగా మారారు.ఇక పరిపాలనలో వారి ప్రమేయం ఉండదు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల విషయంలోనూ ఇదే తరహా అనిశ్చితి కొనసాగుతోంది. పునర్విభజన ప్రక్రియ పూర్తి కావాలని, కుల గణన నిర్వహించాల్సి ఉందని ప్రభుత్వం చెబుతున్న కారణాలు ఎన్నికలు మరింత జాప్యం జరిగే సంకేతాలుగా కనిపిస్తున్నాయి. మొత్తమ్మీద గ్రామీణ స్థాయిలో స్వపరిపాలనకు తాత్కాలికంగా విరామం లభించి,ప్రత్యేక అధికారుల చేతుల్లోకి అధికారం బదిలీ కావడం ఇప్పుడు జరుగుతున్న ప్రక్రియ. అయితే వివిధ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలు కనుచూపు మేరలో కనిపించడం లేదని పరిశీలకులు భావిస్తున్నారు. వాస్తవానికి మరో ఆరు నెలల వరకు ప్రత్యేక అధికారుల పాలననే పొడిగించే అవకాశం ఉందన్నది విశ్లేషకులు మాట.ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి కరువుప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతున్నాయా? లేదా? అని చూసే వారధిగా స్థానిక నాయకులు ఉంటారు.అధికారులు కేవలం కాగితాల మీద ఉన్న గణాంకాలనే నమ్ముతారు. దీనివల్ల నిజమైన లబ్దిదారులు పథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉంది.సర్పంచులు గ్రామసభలు నిర్వహించి, ప్రజల ప్రాధాన్యతలను బట్టి నిధులు ఖర్చు చేస్తారు. కానీ అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికే చూస్తారు తప్ప గ్రామానికి నిజంగా ఏది అవసరమో దానిపై దృష్టి పెట్టకపోవచ్చు. సాధారణంగా పంచాయతీ తీర్మానం ద్వారా పనులు వేగంగా జరుగుతాయి. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రతి చిన్న పనికీ పైస్థాయి అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల అభివృద్ధి పనులు మందగిస్తాయి.ఒక అధికారికి ఒకేసారి రెండు మూడు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంటుంది.ఆ గ్రామంలోని అంతర్గత సమస్యలు,వీధి దీపాలు, డ్రెయినేజీ వంటి చిన్న చిన్న సమస్యలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండదు. ప్రజల అవసరాల కంటే ప్రభుత్వ ఆదేశాలకే వారు ప్రాధాన్యత ఇస్తారు.ఎన్నికలు జాప్యం జరిగితే ఇబ్బందులేఎన్నికైన ప్రతినిధులు ఉన్నప్పుడు ప్రతి పైసా ఖర్చుపై గ్రామస్తులు పర్యవేక్షణ ఉంచుతారు. అధికారుల పాలనలో నిధుల వినియోగంపై ఆడిగే వారు లేకపోవడం వల్ల అవినీతికి ఆస్కారం ఉంటుంది. పనులు నాణ్యతగా జరుగుతున్నాయో? లేదో చూసే స్థానిక పర్యవేక్షణ వ్యవస్థ బలహీన పడుతుంది. సర్పంచ్ లేకపోతే కనీసం వార్డు సభ్యులైనా తమ వీధి సమస్యల గురించి పోరాడుతారు.కానీ ఒక అధికారికి పూర్తి గ్రామంపై పట్టు ఉండదు.దీని వల్ల కొన్ని వీధులు లేదా వార్డులు అభివృద్ధికి పూర్తిగా దూరమయ్యే ప్రమాదం ఉంది.రాజ్యాంగంలోని 73వ సవరణ ప్రకారం గ్రామసభ అనేది అత్యంత శక్తివంతమైనది.పల్లెల్లో ఏ పని జరగాలన్నా గ్రామసభ ఆమోదం తెపాలి.అధికారుల పాలనలో గ్రామసభలు కేవలం నామమాత్రంగా మారిపోతాయి లేదా అసలు నిర్వహించబడవు.దీనివల్ల ప్రజల భాగస్వామ్యం పూర్తిగా తగ్గిపోతుంది.వీలైన త్వరలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుకుంటున్నారు.

మరమ్మత్తుల ఖర్చులో మర్మమేంటో..?

- రూ.6 లక్షలు ఖర్చు చేసినా మారని తీరు - తహసీల్దార్ కార్యాలయ మరమ్మతుల్లో మర్మం

బీటలుమారని తహసీల్దార్ కార్యాలయ భవనం

పైన చూసుకోవాలో.. పని చేసుకోవాలో..?



నిధుల ఖర్చు..పై పెచ్చు భయపెట్టు

యాడికి(తాడిపత్రి), ఏప్రెల్ 2, ప్రభాతవార్త

ప్రజా సేవలో భాగంగా ప్రజావసరాల కోసం ఏర్పాటైన ప్రభుత్వ కార్యాలయాలు సౌకర్యవంతంగా ఉంటేనే ఉద్యోగుల సేవలు సులభతరంగా ఉంటాయి. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొనే కార్యాలయాల మరమ్మతులకు, నిర్వహణకు తరచూ ప్రభుత్వ నిధులను వినియోగిస్తుంటారు. ఈ నిధుల ఖర్చుతో కొంతలో కొంతైనా కార్యాలయాల రూపురేఖలు మారాలి. కానీ యాడికి తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల 2025-26 ఆర్థిక సంవత్సరానికి చెందిన 15వ ఆర్థిక సంఘం నిధులకు పరిపాలనామోదం పొంది మరమ్మతు పనులు చేపట్టారు. మొదటి సారి మరమ్మతులు, నిర్వహణ ఖర్చుల కింద రూ.2 లక్షలు, రెండో సారి మరమ్మతుల కింద రూ.2 లక్షలు, అదనపు సౌకర్యాల కోసం మూడోసారి రూ.2 లక్షలు వంతున మొత్తం రూ.6 లక్షలు ఖర్చు చేసినా కార్యాలయ తీరు మారలేదు. 17వ సర్వసభ్య సమావేశంలో ఈ తీర్మానానికి ఆమోదం తెలిపి పనులు చేపట్టినా భయం నీడనే ఉద్యోగులు, సిబ్బంది పనిచేయాల్సి వస్తోంది. డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, ఏఎస్ఓ, జూనియర్ అసిస్టెంట్ తదితరులు విధులు నిర్వహించే గదిలో పెచ్చులూడుతున్నతీరు నిధుల ఖర్చును వెక్కిరిస్తోంది. ఈ గదిలో బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. పైన పెచ్చులూడుతాయని చూసుకోవాలో..తాము చేయాల్సిన పనిని చూసుకోవాలో తెలియని దుస్థితిలో ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వస్తోంది. తహసీల్దార్ భవనం ముంగిట పై భాగంలో బీటలు వారిన తీరు కూడా కార్యాలయ దుస్థితికి నిదర్శనంగా నిలుస్తోంది.నిధుల ఖర్చుతో చేపట్టిన హడావుడి పనులు ఏ మేరకు కార్యాలయంలో సౌకర్యాలు సమకూర్చాయో కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. నిత్యం సమస్యలతో వచ్చే ప్రజలతో రద్దీగా ఉండే తహసీల్దార్ కార్యాలయ మరమ్మతులకు వెచ్చించిన నిధులు ఏ మేరకు ప్రయోజనం చేకూర్చాయో అటు అధికారులకు, ఇటు పాలకులకే తెలియాలి.

రైతుల భూ హక్కుల రక్షణ బాధ్యత సర్కారుదే

- పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం..!!

- భూ కొనుగోలుదారులు...భూ సర్వే అనంతరమే భూ క్రయ విక్రయాలు చేయాలి

- గోరంట్ల మండలం కమ్మవారిపల్లిలో నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

పాసుబుక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్

గోరంట్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రైతుల భూహక్కులకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం గోరంట్ల మండలం కమ్మవారిపల్లి గ్రామంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భూముల కొనుగోలు సమయంలో సర్వే చేయించుకోకపోవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, భూమిని కొనేటప్పుడు తప్పనిసరిగా సర్వే చేయించుకొని, కొనుగోలు చేసిన మేరకే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు, ప్రజలకు సూచించారు. సర్వే చేయకుండా భూమి కొనుగోలు చేస్తే పత్రాల్లో ఉన్న వివరాలకు, భూమిపై ఉన్న వాస్తవ పరిస్థితికి తేడాలు వస్తాయని తెలిపారు. ఈ సమస్య రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లోనూ విస్తృతంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో సర్వేయర్ అందుబాటులో ఉంటారని, సర్వేకు దరఖాస్తు చేసుకున్నప్పుడు నోటీసు జారీ అవుతుందని, నోటీసు రోజున రైతులు హాజరైతే వారం రోజుల్లో సర్వే పూర్తవుతుందని తెలిపారు. సబ్ డివిజన్ సర్వేను 15 రోజుల్లో, నూతన పట్టాదారు పాసు పుస్తకం జారీని 30 రోజుల్లో పూర్తి చేయాల్సిన నిబంధనలు ఉన్నాయని వివరించారు. భూ సంబంధిత సేవలైన సర్వే, మ్యుటేషన్, అడంగల్, 22-ఏ చుక్కల భూములు, తదితర పథకాల సేవలు గ్రామ సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా, వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రీసర్వే సమయంలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో నోటీసులు జారీ చేసి, రోవర్ సహాయంతో కొలతలు తీస్తారని, వచ్చిన విస్తీర్ణ వివరాలను సంబంధిత రైతులకు తెలియజేస్తారని చెప్పారు. ముఖ్యంగా సర్వే సమయంలో హద్దులు కొలిచేటప్పుడు రైతులు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. అనంతరం తహశీల్దార్ మధునాయక్ మాట్లాడుతూ భూ రికార్డుల పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల వల్ల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కమలాబాయి, తహశీల్దార్ మధునాయక్, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి నరేష్, స్టేట్ డైరెక్టర్ సోము, నారా లోకేష్ యువదళం వ్యవస్థాపకులు పచ్చ అశోక్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, నరేంద్ర రాయల్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ చాంద్‌బాషా, కృష్ణమూర్తి, మందలపల్లి గంగాధర, కురుబ మల్లికార్జున, కావేరి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంను రైతులు తప్పక పాటించాలి

వ్యవసాయ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 02 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంను రైతులు తప్పక పాటించడం మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం నగరంలోని కదిరి రోడ్ లో ఉన్న ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రకృతి వ్యవసాయ టిఒటి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిడిఎంఎస్ ను పెద్దఎత్తున్న జిల్లాలో ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సెరికల్చర్ మొదలైన అన్ని రకాల పంటల్లో ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించి ముందుకు తీసుకువెళ్ళాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయంలో వినూత్న మోడల్స్ ను మన జిల్లా ద్వారా మన దేశంతో పాటు, ప్రపంచ దేశాలకు ఆదర్శం అవ్వడం గర్వకారణం అని అన్నారు. డిపిఎం వి.లక్ష్మీ నాయక్ కి, రైతులకు ప్రత్యేక అభినందనలను తెలిపారు. వీలైనంతవరకు రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మార్చాలని, వచ్చే ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, సైక్లోన్ వచ్చినప్పుడు కూడా ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట సాగుచేసిన రైతుల పొలాలు బాగున్నాయని, ఈ విషయం రైతులకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల అమలుపై స్టేట్ లెవెల్ ఓరియెంటెషన్ ఎల్ నినో వచ్చినప్పుడు నేలను పంటలతో కప్పి ఉంచే క్రమంలో తీసుకోవాల్సిన నూతన వినూత్న మోడల్స్ గురించి చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఆఫీసర్ వివరించారు. ఎస్ 2 ఎస్ విధానాల అమలు గురించి, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో చేపడుతున్న మోడల్స్ అరటి, దానిమ్మ, పత్తి, వరి, చిని, వక్క, మల్బరీ, శెనగ, వేరుశనగ, కూరగాయలు అనేక రకాల మోడల్స్ గురించి, ప్రకృతి వ్యవసాయ విధానాలను చేయడం వలన నేలలో వస్తున్న మార్పులు, రైతులకు ఒక ఎకరాల్లో ఐదు రకాల పంటలను పెట్టడం ద్వారా ఐదు ఎకరాల పంటల దిగుబడిని ఒక ఎకరాల్లో తీసుకునే విధానంలో ఉండటం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని రైతుల ఫీల్డ్ లను చూపిస్తూ చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఆఫీసర్ క్లుప్తంగా వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి రవి, శ్రీ సత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ముందుకు తీసుకు వెళ్ళాలన్నారు. డిపిఎం లక్ష్మీ నాయక్ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పరిధిలో చేస్తున్న వినూత్న మోడల్స్ అన్ని కూడా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వెళ్ళటానికి కారణమైన చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఆఫీసర్, రైతులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఏలు, ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, ఎంఏటలు, ఉద్యానవన శాఖ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు, సెర్ప్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరైయ్యారు.

ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి

- పార్లమెంట్లో అమరావతి బిల్లు పాస్ కావడంపై మంత్రి సవిత హర్షం - ప్రధాని మోడీకి, ఎంపీలకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సవిత

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి గా పార్లమెంటులో బిల్లు పాస్ కావడంతో, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రపంచం మెచ్చుకోదగిన రాజధాని నిర్మాణం కాబోతోందని, స్వర్ణాంధ్రప్రదేశ్ కు బలమైన పునాదులు పడుతున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వెలిబుచ్చారు. గురువారం పట్టణంలోని టిడిపి అన్న క్యాంటీన్ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరావతికి పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, జగన్ మైండ్ పని చేయడం లేదన్నారు. నిన్నటి వరకూ మూడు ముక్కలాట ఆడిన జగన్ నేడు మావిగన్ అంటూ పిచ్చి ప్రేలాపన చేస్తున్నాడని మండిపడ్డారు. గురువారం రాజ్యసభలో అమరావతికి బిల్లుకు వైసీపీ మినహా అన్ని పార్టీల ఎంపీలూ ఆమోదం తెలపడం ఆనందకరమన్నారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి నడుం బిగించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. జగన్ ఈ జన్మకు అధికారంలోకి రాలేడు అని, విపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి జై కొట్టిన జగన్, అధికారంలోకి రాగానే మాట మార్చేశారన్నారు. నిన్నటి వరకూ మూడు ముక్కలాట ఆడిన జగన్ ఇప్పుడు మావిగన్ అంటూ పిచ్చి ప్రేలాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పట్టణంలోని అన్న క్యాంటీన్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకూ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, చైర్ పర్సన్ పోతిరెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్,అర్బన్ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు, టిడిపి నాయకులు త్రివేంద్ర,బాబుల్ రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు కృష్ణమూర్తి, బిజెపి నాయకులు రామకృష్ణ, జనసేన శ్రీదేవి పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈ విశ్వనాథ్ పై వేటు పడేనా?

- 15 రోజుల వ్యవధిలోనే 33 విద్యుత్ స్తంభాలు కర్ణాటక రాష్ట్ర కౌలుదారునికి అప్పగింత

- సీనియార్టీకి తిలోదకాలు..

సీనియార్టీ లేని భూస్వాముల పాలాల్లో నిల్వ ఉంచిన 33 విద్యుత్ స్తంభాలు

మడకశిర టౌన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మడకశిర మండల పరిధిలోని సి,కొడుగేపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఏఈ, విశ్వనాథ్ అవినీతి అక్రమాలు తవ్విన కొద్ది వెలుగు చూస్తున్నాయి. రైతులేమో విద్యుత్ సర్వీసుల కోసం విద్యుత్ స్తంభాలు, బోరు బావి ట్రాన్స్ఫార్మర్ల కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తుంటే కర్ణాటక రాష్ట్రానికి ఓ బడా బాబు కౌలు రైతులకు మాత్రం అమ్య అమ్యలు అధికారికి చేతులు తడ పడంతో ఆగమేఘాలపై33 విద్యుత్ స్తంభాలను అందివ్వడం ఆ శాఖ అవినీతికి పరాకాష్టగా మారింది అని నియోజకవర్గ రైతులు చర్చించుకుంటున్నారు. మండల పరిధిలోని సి. కొడిగేపల్లి గ్రామంలో 5 మంది రైతులతో కర్ణాటకకు చెందిన కౌలుదారులు దాదాపు 100 ఎకరాలను కౌలుకు తీసుకోవడం జరిగింది. స్వయంగా మీసేవ కేంద్రాలకు వెళ్లి ఏఈ,విశ్వనాథ్ ఇందుకు విద్యుత్ సరఫరా కోసం 33 విద్యుత్ స్తంభాలతో పాటు 5 ట్రాన్స్ఫార్మర్లను ఇవ్వడానికి అధికారులతో మంతనాలు జరిపి 15 రోజుల క్రితం దరఖాస్తు పట్టణంలోని హిందూపురం రోడ్డులోని ఓ మీసేవ కేంద్రం. గుడిబండ మండలంలో ఓ మీసేవ కేంద్రంలో అ మిసేవ యజమానుల ఫోన్ నంబర్లతోనే అప్లై చేశారు. వారికి వెంటనే 15 రోజులలోపే విద్యుత్ స్తంభాలను ఏఈ,విశ్వనాథ్ అందించారు. పాత్రికేయులు వెళ్లి మీసేవ యజమానులకు వివరణ కొరక స్వయంగా ఏఈ, విశ్వనాథ్ అప్లై చేయమంటేనే విద్యుత్ స్తంభాలకు ట్రాన్స్ఫార్మర్లకు మేము అప్లై చేశామని మీసేవ నిర్వాహకులు తెలియజేశారు. విద్యుత్ శాఖ ఏఈ చెప్తే మేము చేయకపోతే ఎలా అని కూడా తెలియజేశారు. ఇక రేపో మాపో ట్రాన్స్ఫార్మర్లను కూడా అందివ్వడానికి సిద్ధపడుతున్న నేపథ్యంలో ఈ అవినీతి వెలుగు చూడడంతో విద్యుత్ శాఖ ఈఈ చంద్ర నాయక్ విచారణ చేపట్టి ఇక్కడ జరిగిన అవకతవకలపై రిపోర్ట్ పంపించాలని డీఈ రఘుకు సూచించారు. దీంతో డిఈ జరిగిన విద్యుత్ స్తంభాల అవినీతిపై ఉన్నతాధికారులకు రిపోర్ట్ పంపిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో వందలాది ట్రాన్స్ఫార్మర్లు గతంలో పంపిణీ చేసిన వాటికి విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో చాలామంది విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను తమ ఇంటి వద్ద ఉంచుకోవాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడింది రెండు మూడేళ్లుగా ఎదురు చూస్తూ ఉన్నా అసలైన రైతుకు విద్యుత్ సామాగ్రి అందక వ్యవసాయ సాగుకు వెనుగంజ వేస్తున్న పరిస్థితి మిగతా 2లో

ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

- ఊపిరి పీల్చుకున్న విద్యాశాఖ అధికారులు - ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన డీఈఓ - 6 నుండి స్పాట్ వ్యాల్యూషన్ ప్రారంభం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మార్చి 16వ తేదీ నుండి ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు గురువారం తో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా 143 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరిగాయి. షెడ్యూల్ ప్రకారంగా ఈనెల ఒకటవ తేదీన పరీక్షలు ముగియాల్సి ఉంది. కానీ ఉగాది పండుగ రోజు జరగాల్సిన ఇంగ్లీష్ పేపర్ పరీక్షను గురువారం కు మార్పు చేస్తూ విద్యాశాఖ చర్యలు తీసుకుంది. ఆ విధంగా ఆఖరి రోజు పరీక్షకు 32053 మందికి గాను 31678 మంది హాజరై మిగిలిన 375 మంది గైర్హాజరయ్యారు. ఏడు మంది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 41, జిల్లా విద్యాశాఖ అధికారి రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

పరీక్షల్లో ఆ ఒక్క ఘటనే: పదో తరగతి పరీక్షల్లో భాగంగా ఈనెల 16వ తేదీ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఏ సెంటర్ లో విద్యార్థి లక్ష్మీకాంతరెడ్డి పరీక్ష రాయడానికి వచ్చారు. ఆరోజు తెలుగు పేపర్ పరీక్ష జరగాలి. కానీ ఇన్విజిలేటర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆ విద్యార్థికి కాంపోజిట్ ప్రశ్నపత్రం ఇవ్వడం జరిగింది. పరీక్ష రాసిన తర్వాత చివరిలో ఈ సబ్జెక్టు తనది కాదని గమనించి ఇన్విజిలేటర్ కు తెలియజేయడం జరిగింది. ఇప్పుడేమి చేయలేమని, ఈ నెల 31వ తేదీ తెలుగు పేపర్ పరీక్ష పరీక్ష రాయిస్తామని సర్ది చెప్పడం జరిగింది. ఆ విధంగానే ఆరోజు పరీక్షకు విద్యార్థి వెళితే మిగతా 2లో

అక్కమహాదేవి జయంతి వేడుకలు

పూజల్లో పాల్గొన్న మహిళలు

హిందూపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మహా శివ భక్తురాలు అక్క మహాదేవి 896 జయంతి వేడుకలు హిందూపురం వీరశైవ సంఘం, అక్క మహాదేవి మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం వైభవంగా జరిగాయి. పట్టణంలోని మెయిన్ బజార్ లో ఉన్న శ్రీ బసవేశ్వర శివాలయంలో అక్క మహాదేవి వెండి ప్రతిమ తో పాటు ప్రత్యేక చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పుష్పాలంకరణ చేశారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు శివ సంకీర్తనలను ఆలపిస్తూ భజనలు చేశారు. తదుపరి మహిళలకు ఒడి బియ్యం పెట్టారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు ముద్దమ్మ, రేణుక తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా సంఘం అధ్యక్షులు వీరభద్రప్ప హాజరయ్యారు.

విద్యుత్ ఏఈ విశ్వనాథ్ పై వేటు పడేనా?

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డి ఈ. రఘు

మొదటిపేజీ తరువాయి... అగుపిస్తూ ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో 15 రోజుల క్రితం దరఖాస్తు చేసుకున్న కర్ణాటక ఓ బడా బాబు కౌలు రైతులకు 33 విద్యుత్ స్తంభాలు అందించడం వెనుక లక్షలు చేతులు మారాయి అన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అందులోనూ విద్యుత్ సర్వీసుల కోసం కానీ, విద్యుత్ సామాగ్రి అందించడంలో సీనియార్టీని తుంగలో తొక్కి చేయి తడిపిందే తడవుగా ఇవ్వడం జరుగుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇక్కడ జరిగిన 33 విద్యుత్ స్తంభాలు అందించడమే ఇందుకు నిదర్శనంగా భావిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం చివరి రోజుల్లో ఇలా అప్పగించడం మరింత వివాదానికి దారితీసింది. ఎందుకంటే ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత మళ్లీ డిమాండ్ మేరకు సప్లై ప్రభుత్వం చేయగలుగుతుంది ఇలాంటి తరుణంలో సీనియార్టీని కాదని అప్పగించడంపై అధికారులు దర్యాప్తు చేశారు ఈ దర్యాప్తులోనే ఓ సచివాలయ ఉద్యోగి పై బుధవారం సస్పెన్షన్ వేటు పడింది. ముఖ్యంగా రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలకు అప్లై చేసుకుంటే చిన్న విద్యుత్ స్తంభాలను ఇవ్వాలి. అయితే ఈ 100 ఎకరాల పొలంలో పెద్ద స్తంభాలు ఇవ్వడం కూడా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినట్లు తెలిసింది . ఈ 100 ఎకరాల భూస్వాము ల విషయంలో తీగ లాగితే డొంక కదిలినట్లు మీసేవ కేంద్రాల ద్వారా బుకింగ్ చేసినట్లు తేటతెల్లమయింది . ఏది ఏమైనా విద్యుత్ శాఖలో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయకపోతే ఇది ప్రధానంగా వ్యవసాయ రంగంపై ములిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారైంది. విద్యుత్ స్తంభాల దుర్వినియోగంపై విద్యుత్ శాఖ ఏడి, రఘు ను వివరణ కోరగా విద్యుత్ స్తంభాల దుర్వినియోగంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని తెలిపారు. అంతేకాకుండా సీనియార్టీ ప్రకారం ఇచ్చారా లేదా సీనియార్టీని అతిక్రమించి ఇచ్చారా అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

మొదటిపేజీ తరువాయి...నీ పేరుతో ఓఎంఆర్ షీట్ రాలేదని, అందువలన పరీక్ష రాయించలేమని చెప్పడంతో ఆవేదనతో వెనక్కి వెళ్ళిపోయారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి రావడంతో ఆయన పరీక్షల విభాగం డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆ విద్యార్థికి న్యాయం చేస్తామని చెప్పారని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఆ మహిళ ఇన్విజిలేటర్ కు నోటీసు ఇచ్చామని, అందుకు ఇచ్చిన సమాధానాన్ని కూడా డైరెక్టర్ కు పంపించడం జరిగిందని, ఆ ఇన్విజి లేటర్ పై కచ్చితంగా చర్యలు ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు వార్తకు తెలిపారు. అందరికీ కృతజ్ఞతలు: డీఈఓ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి కృషిచేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్జెడి, జిల్లా అబ్జర్వర్, ఇతర శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు, టీచర్లు, పాత్రికేయులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.6 నుండి స్పాట్ వ్యాల్యూషన్ ప్రారంభం:మార్చి 16వ తేదీ నుండి ఈనెల రెండవ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగాయి. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని కెఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి స్పాట్ వ్యాల్యూషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని, ప్రక్రియ ఈనెల ఆరో తేదీ నుండి 15 తేదీ వరకు జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఇందుకు స్పెషల్ అసిస్టెంట్లు, ఏఈలు, సీఈలను రాష్ట్ర విద్యాశాఖ అధికారులు నియామిస్తూ లీప్ యాప్ లో ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఆ ఉత్తర్వులను డౌన్లోడ్ చేసుకొని స్పాట్ వ్యాల్యూషన్ డ్యూటీకి హాజరు కావాలన్నారు. స్పెషల్ అసిస్టెంట్లు ఈనెల నాలుగో తేదీ రిపోర్ట్ చేసుకోవాలని, ఏఈలు, సీఈలు కూడా ఒకరోజు ముందుగా రిపోర్ట్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్పాట్ వ్యాల్యూషన్ లో ప్రతి ఒక్కరు నిబంధనలకు లోబడి విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

కిష్టిపాడు పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా అధికారి

పెద్దవడుగూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండలం కిష్టిపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం జిల్లా ఆశా నోడల్ అధికారి త్రిలోక్‌నాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిల్కారి సేవలు గర్భవతులు తప్పకుండా వినియోగించుకోవాలని ఇందులో గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సేవలు, పౌష్టికాహారం గురించి తెలియచేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి అనంతరం ఆశాలకు సంబందించిన ఈఆశాయాప్ గురించి ఆశాల ను అడిగి తెలుసుకుని సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌శ్రీనివాసబాబు, డాక్టర్‌త్రివేణి, యుడిసిహర్ష,ఎంపిహెచ్ఇఒ ఎస్.రాము, సూపర్‌వైజర్ ఓబుళమ్మ, ఆశాలు, గర్భవతులు పాల్గొన్నారు. జరిగినది.

పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

పుట్లూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సర్పంచుల పదవీకాలం పూర్తికావడంతో పుట్లూరు మండలంలోని 23 పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో భాగంగా పుట్లూరు, కోమటికుంట్ల, శనగల గూడూరు,కందికాపుల,కొండేపల్లి గ్రామపంచాయతీలకుఎంపిడిఒ అలివేలమ్మ, తక్కళ్లపల్లి, గాంద్లపాడు, సి.వెంగన్నపల్లి, బాలాపురం పంచాయతీలకు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీధర్, మడుగుపల్లి, మడ్డిపల్లి, ఏ.కొండాపురం పంచాయతీలకు ఎంఇఒ శ్రీదేవి, చెర్లోపల్లి, చాలవేముల, గరుగుచింతలపల్లి పంచాయతీలకు వ్యవసాయాధికారి కాత్యాయని, వెల్లుట్ల, జంగంరెడ్డిపేట పంచాయతీలకు డిప్యూటి తహశీల్దార్ మహబూబ్‌బాష, కడవకల్లు, అరకటివేముల, దోసలేడు. సూరేపల్లి పంచాయతీలకు డిప్యూటి ఎంపిడిఒ శివప్రసాద్, కుమ్మనమల, రంగరాజుకుంట పంచాయతీలకు జిఎస్‌డబ్ల్యుఎస్ డిప్యూటి ఎంపిడిఒ బాబాఫకృద్దీన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సర్పంచు శివరామయ్యను సన్మానించిన సచివాలయం ఉద్యోగులు

పుట్లూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

పుట్లూరు మండలం కందికాపుల గ్రామ పంచాయతీ సర్పంచు శివరామయ్యను గురువారం సచివాలయం ఉద్యోగులు సన్మానించారు. సర్పంచు తన పదవీకాలంలో సచివాలయం ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకారం ఇచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ శివప్రసాద్, ఎపిఒ తులసిప్రసాద్, ఈసీ ఆంజనకుమార్, పంచాయతీ సెక్రటరిలు వసుంధర, హర్ష, సచివాలయం ఉద్యోగులు లోకేశ్వరి, వెంకటకృష్ణ, వనిత, హరిత, రంగనాథ్, షెక్షావలి, రష్మిక, గ్రీన్ అంబాసిదర్లు, తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు మల్లేశ్వర ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతం

స్వామివారి మూల విరాట్టును తాకిన సూర్యకిరణాలు



మల్లేశ్వర స్వామి మూల విరాట్టు పై సూర్య కిరణాలు పడుతున్న దృశ్యం

కంబదూరు ,ఏప్రిల్ 2, ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలోని పురాతన కమల మల్లేశ్వర స్వామి ఆలయంలో గురువారం అద్భుత దృశ్యం ఆవిష్కృతం అయింది. ఉదయాన్న గర్భాలయంలోని మూల విరాట్టు ను సూర్యకిరణాలు తాకాయి. ఉదయం 6గంటల 10 నిమిషాలకు స్వామివారిని స్పృశించాయి. సూర్యునిలేలేత కిరణాలు కొన్ని సెకన్లపాటు మూల విరాట్టుపై ప్రకాశించాయి. కిరణస్పర్శ సమయంలో శివలింగం బంగారుచాయలో కనువిందు చేసింది.ఈ అపురూప దృశ్యం చూసిన భక్తులు భక్తి పరవశంతో పరవశించి పోయారు . ధ్వజ స్థంభం దాటుకొని నంది విగ్రహం మీదుగా గర్భగుడిలోని మూల విరాట్టును సూర్యకిరణాలు తాకడం స్వామి వారి లీలగానే భక్తులు భావిస్తారు. ఈ ఘట్టాన్ని చూసేందుకు భక్తులు ఉదయాన్నే ఆలయానికి తరలివస్తుంటారు. వాతావరణం అనుకూలంగా ఉంటే రేపు కూడా సూర్యకిరణాలు మల్లేశ్వర స్వామి మూల విరాట్టును తాకనున్నాయి. ఉత్తరాయణ , దక్షిణాయనంలో ప్రతి ఏడాది రెండు రోజులు మాత్రమే స్వామివారిని సూర్యకిరణాలు తాకడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమయంలో స్వామివారిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని భక్తులు నమ్ముతుంటారు.

నీటి పన్నులు చెల్లిస్తేనే నీళ్లు వదులుతాం

చిలమత్తూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

అధికారులకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

నీటి పన్నులు చెల్లిస్తేనే నీళ్లు వదులుతాం అంటూ ఈఓఆర్‌డి విజయ భాస్కర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కోట్లోపల్లి గ్రామంలో దాదాపు 100 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గత మూడు నెలలుగా పంచాయతీ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచును సంప్రదించినా సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సమస్యను తెలియజేయడానికి ఎంపిడిఒ కార్యాలయానికి వెళ్లిన గ్రామస్తులకు పన్నులు చెల్లిస్తేనే నీటి సరఫరా చేస్తామని ఈఓఆర్‌డి చెప్పడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ముందు గ్రామస్తులు బైఠాయించి నిరసనకు దిగారు. గ్రామ పంచాయతీ వాటర్‌మెన్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, కార్యదర్శి పర్యవేక్షణలో లోపం ఉందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఫిరంగి ప్రవీణ్‌కుమార్ గ్రామస్తులకు మద్దతు తెలిపారు. నీటి పన్నులు చెల్లిస్తేనే నీళ్లు వదులుతారా అని అధికారులను ప్రశ్నించారు. సమస్యపై స్పందించాల్సిన సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. సమాచారం తెలుసుకున్న ఎంపిడిఒ హరికృష్ణ బాలాజీ, డిప్యూటీ ఎంపిడిఒ భాస్కర్ అక్కడికి చేరుకుని రేపటి నుండి నీటి సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు.

అమ్మ ఆశీస్సులతో గర్భవతులకు భోజన వసతి

-లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్

గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

తన కన్నతల్లి ఆశీస్సులతో గర్భవతుల ఆకలి తీర్చడం పూర్వజన్మ పుణ్యమని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ అన్నారు. గురువారం లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైద్యపరీక్షల కోసం వచ్చిన 65 మంది గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ప్రతి వారం క్రమం తప్పకుండా తన తల్లి జ్ఞాపకార్థం మాతృమూర్తులకు భోజనం అందజేస్తున్నట్లు తెలిపారు. పేద గర్భవతులకు అండగా నిలవడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ వెంకట చిరంజీవి, సిబ్బంది, చైర్మన్ మిత్రులు పాల్గొన్నారు.

ఘనంగ సర్పంచ్ వీడ్కోలు సభ

వీడ్కోలు సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో దాస్ నాయక్

డి.హిరేహాళ్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

పదవీకాలం ముగిసిన పంచాయతీ సర్పంచు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఎంపీడీవో దాస్ నాయక్ అధ్యక్షతన ఘనంగ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. గురువారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం (సచివాలయం 1) ఆవరణలో వైకాపా నాయకుడు, వీడిసి అధ్యక్షుడు సింగాడి మంజునాథ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటుచేశారు. ఈ వీడ్కోలు సన్మాన సభలో సర్పంచు లక్ష్మి, ఉపసర్పంచ్ కరిడి మల్లికార్జున, 14 మంది వార్డు సభ్యుల పనితీరు, గ్రామాభివృద్ధి కోసం

సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం

తమ సహాయ, సహకారాలు అందించారని పాలనాపరంగ తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చారని మెమెంటోలు అందజేసి సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది పాలనాధికారి బలరామారావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు ఇతర సిబ్బందితో పాటు వైకాపా నాయకులు రహంతుల్ల, పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతు పాలనాపరంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సహకరించి పంచాయతీ అభివృద్ధికి ఎంతో సహకరించారని దీంతో అందరం సమిష్టిగా గ్రామంలో అనేక అభివృద్ధి పనులను చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 8 న మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశంలో పదవీకాలం ముగిసిన సర్పంచులు, వార్డు సభ్యులు అందరికీ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లింగయ్య గ్రామానికి చెందిన పలువురు యువకులు పాల్గొన్నారు.

పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం

-సర్పంచుల సన్మానసభలో వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి

సర్పంచులను సన్మానిస్తున్న దృశ్యం

గుంతకల్లు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి అన్నారు. రానున్న రోజులు వైఎస్ఆర్‌సిపివేనని ఎవరూ అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. గురువారం సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ క్యాంప్ కార్యాలయంలో సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నైరుతిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వై.వెంకట రామిరెడ్డి తిరిగి ఎమ్మెల్యే అవుతారన్నారు. ప్రస్తుతం ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. రెండేళ్ల కాలంలోనే కూటమిప్రభుత్వం అంతులేని ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నాయకులు, కార్యకర్తల సమస్యలను డిజిటల్‌బుక్‌లో నమోదుచేయాలని సూచించారు.ఈ సందర్భంగా నైరుతిరెడ్డి, యువ నాయకులు మంజునాథరెడ్డిని మాజీ సర్పంచులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జింకల రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, నాయకులు తిక్కస్వామి, రంగనాయకులు, బాబురావు, సోమిరెడ్డి, జయరామిరెడ్డి, గోవిందనాయక్, అశోక్, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

రాజధాని అమరావతికి చట్టబద్ధత

-టిడిపి నాయకుల హర్షం

ఆనందోత్సాహాల్లో టిడిపి నాయకులు

చిలమత్తూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఆంధ్రుల కల రాజధాని అయిన అమరావతికి చట్టబద్ధత హామీలో భాగంగా మరో కీలక ముందడుగు వేస్తూ కేంద్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తూ రాజ్యసభలో కేంద్రం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదం పొందడంపై చిలమత్తూరు మండల టిడిపి శ్రేణులు ఆనందోత్సాహంలో మునిగితేలారు. మండల వ్యాప్తంగా ఆయా పంచాయతీల్లో ముఖ్యనాయకులు చిలమత్తూరు ప్రధాన రహదారి గుండా కార్యకర్తలతో మమేకమై ఒకవైపు జాతీయ జెండా మరోవైపు తెలుగుదేశం పార్టీ జెండాలు పట్టుకుని ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జై అమరావతి, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండల టిడిపి ముఖ్యనాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచు ఆదినారాయణకు ఘన వీడ్కోలు

-ప్రజల మనసుల్లో స్థానమే శాశ్వతం

లేపాక్షి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సర్పంచు, వార్డు మెంబర్లను సన్మానించిన దృశ్యం

పదవులు వస్తాయి.. పోతాయి.. కానీ ప్రజల మనసుల్లో సంపాదించుకున్న స్థానం శాశ్వతమని లేపాక్షి సర్పంచు ఆదినారాయణ అన్నారు. గురువారం లేపాక్షి పంచాయతీ కార్యాలయంలో సర్పంచు, వార్డు సభ్యుల పదవీ కాలం ముగియడంతో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ భావోద్వేగానికి లోనవుతూ సామాన్య కుటుంబంలో పుట్టిన తనకు ఎంపిటిసిగా, సర్పంచుగా పదేళ్ల పాటు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకుడుగా కాకుండా సేవకుడిలా పనిచేశానని, భవిష్యత్తులోనూ ప్రజల పక్షాన ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం అధికారులు, నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్‌మెంట్ డైరెక్టర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, జనసేన మండల నాయకులు బాలాజీ, డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

లత్తవరంలో వైభవంగా లక్ష్మినరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

-భారీగా తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్న భక్తులు

-శాస్త్రోక్తంగా జరిగిన రుద్ర, శాంతి, జమాధి హోమాలు, పూర్ణాహుతి





నూతనంగా ప్రతిష్టించిన లక్ష్మినరసింహస్వామి విగ్రహం, ప్రతిష్టించిన శివలింగం, తదితర విగ్రహాలు

ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



ఉత్సవంలో పాల్గొన్న గ్రామపెద్దలు

మండల పరిధిలోని లత్తవరం గ్రామంలోని కొండపైగల ఇటీవల ఆధునీకరించిన ఆలయం లో లక్ష్మినరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్రశుదద్ధ పౌర్ణమి గురువారం వైభవంగా జరిగింది. గతనెల 31వ తేదీ నుండి ప్రారంభమైన ప్రతిష్టాపనోత్సవాల్లో భాగంగా ఉదయం విగ్రహాల ప్రతిష్టాపన, ప్రాణ ప్రతిష్ట, బలిహరణ, రుద్రహోమం, శాంతి జమాధి హోమాలు, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం లక్ష్మినరసింహస్వామి విగ్రహాన్ని విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం మహా మంగళహారతి, మహాసంప్రోక్షణ వేద ఆశీర్వాద కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామం నుండే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు. మధ్యాన్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. సాయంత్రం లక్ష్మినరసింహస్వామి ఉత్సవమూర్తులను మేళతాళాల నడుమ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప, కొర్రపాటి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వాడి వేడిగా మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ చివరి సమావేశం..!

-అభివృద్ధి పనులకు సంబంధించి తీర్మానాలు ఇవ్వలేదని నిరసనలు-సమావేశం జరుగుతుండగానే బయటకు వెళ్లిపోయిన వార్డు సభ్యులు-సన్మానాలు బహిష్కరించిన వైఎస్సార్‌సీపీ మద్దతుదారులైన వార్డు సభ్యులు

అత్యవసర సమావేశంలో ప్రశ్నిస్తున్న వార్డు సభ్యులు

ఉరవకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ చివరి, అత్యవసర సమావేశం గురువారం వాడి వేడిగా జరిగింది. సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన, పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో సమావేశం ప్రారంభంకాగా గత నెల 25న జరిగిన పంచాయతీ టెండర్లను ఆమోదించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడైన వార్డు సభ్యుడు

సమావేశాన్ని బైకాట్‌చేసి వెళ్లిపోతున్న వైఎస్సార్‌సీపీ మద్దతుదారులైన వార్డు సభ్యులు

పి.శర్మస్‌తోపాటు టీడీపీ మద్దతుదారుడైన మీనుగ రవి మాట్లాడుతూ వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై తాము ప్రతిపాదించిన పనులకు తీర్మాణాలు ఎందుకు ఇవ్వలేదని పరిపాలన అధికారిని నిలదీశారు. తాము ప్రజలు ఓట్లు వేస్తే ఇక్కడి వచ్చామని మా మాటలకు కాకుండా బయటి వ్యక్తుల ఫోన్ కాల్లకే మీరు ఎక్కువగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. తమకు తీర్మాణాలు ఇవ్వాలని పట్టుబట్టగా ఇతర వైఎస్సార్‌సీపీ మద్దతుదారులైన వార్డు సభ్యులు మద్దతు పలికారు. కనీసం వీధిలైట్లకు సంబంధించిన మెటీరియల్ కూడా ఇవ్వలేదని పలువురు వాపోయారు. దీంతో పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ పంచాయతీలో నిధుల కొరత ఉందని సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఇలాంటి సమయంలో పనులకు తీర్మాణాలు ఇస్తే బిల్లులు ఎలా చెల్లించగలమని వివరించారు. దీంతో సమావేశం జరుగుతుండగానే వారు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. సర్పంచ్ మీనుగ లలిత వార్డు సభ్యుల తరపున పరిపాలన అధికారితో మాట్లాడి తీర్మాణాలు ఇవ్వాలని కోరగా అందుకు ఆయన ఆమోదం తెలుపలేదు. ఈక్రమంలో సర ్పంచ్‌తోపాటు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులైన వార్డు సభ్యులు సన్మాన కార్యక్రమాన్ని బహిష్కరించగా టీడీపీ మద్దతుదారులైన వార్డు సభ్యులను మాత్రమే పరిపాలన అధికారి శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

రాజధానికి చట్టబద్ధతపై హర్షం

ఎన్టీఆర్ సర్కిల్ సంబరాలు నిర్వహిస్తున్న కూటమి నాయకులు

సోమందేపల్లి మార్చి 2 ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కి చట్టబద్ధత కల్పించే పునర్విభజన చట్ట సవరణ బిల్లు లోకసభ రాజ్యసభలలో నేడు ఆమోదం తెలపడం చాలా సంతోషించదగ్గ విషయం.అందుకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడి కి,హోంమంత్రి అమిత్ షా కి,ఎన్డీఏ కూటమి ఎంపీలకు,దేశంలోని ఇతర పార్టీల ఎంపీలకు అందరికీ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేసిన కూటమి నాయకులు గురువారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో బాణాసంచారాలు పేల్చి జెండాల చేత పట్టుకుని జై తెదేపా జై జై కూటమి నాయకత్వం అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున సంబరాలను నిర్వహించుకున్నారు రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, మాట్లాడుతూ "అమరావతి రాజధానిగా ఉంచాలని గత వైసీపీ ప్రభుత్వం పై రాజీలేని పోరాటాలు అమరావతి రైతులు ఎన్నో చేసినారు,నేడు వారి కష్టానికి తగిన ఫలితం దక్కింది,నేడు అమరావతి పరిసరాల్లో జెట్ స్పీడ్ తో అభివృద్ధి చెందుతూ ఉంటే,నిన్నటి దినం జగన్ మోహన్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ,నేను మళ్ళీ వస్తే చట్ట ద్వారా రాజధాని నీ మారుస్తారు అని చెప్పడం అత్యంత హాస్యాస్పదం అని తెలియజేసినారు,అలాగే నేడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ, అమరావతి నీ శ్వాస్వత రాజధానిగా ఉంచడం కోసం శాసన సభలో బిల్లు పాస్ చేసి,పార్లమెంట్ ఆమోదం కోసం పంపి నేడు పార్లమెంట్ ఆమోదం కూడా పొందడం,విజయం సాధించడం అమరావతి రైతుల కష్టానికి వచ్చిన ఫలితం.ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినారు,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, టౌన్ కన్వీనర్ వడ్డె సూరి, సూర్యనారాయణ, ఆకుల రమణ, డీలర్ రమేష్ యాదవ్, బాలు,మాగేచెరువు బూత్ కన్వీనర్ అరవింద్,పూజారి శంకర,శివప్ప, సూరి, మంజునాథ్ యాదవ్, ఆసిఫ్, మోహన్, మద్దిలేటి, ఉత్తప్ప,తదితరులు పాల్గొన్నారు....

గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

కంబదూరు మండలంలో 12 పంచాయతీలకు ప్రత్యేక అధికారులు

కంబదూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఏపీ వ్యాప్తంగా సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఎన్నికలు జరిగేంతవరకు గ్రామ పంచాయతీలకు నేటి నుంచి ప్రత్యేక అధికారులను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కంబదూరు మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక అధికారులను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కంబదూరు ,ములకనూరు పంచాయతీలకు ఎంపీడీవో సూర్యనారాయణ, మర్రి మాకులపల్లి ,తిమ్మాపురం డిప్యూటీ ఎంపీడీవో లీలావతి బాయ్, చెన్నంపల్లి ,కురాకులపల్లి తహశీల్దార్ బాలకిషన్, పాళ్ళూరు డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనరసింహులు, నూతిమడుగు ఎంఈఓ 1 ఉమాపతి, కర్తనపర్తి ఎంఈఓ 2 మదన్ మోహన్, రాళ్ళనంతపురం అగ్రికల్చర్ ఆఫీసర్ మహేష్ , గొల్లపల్లి హార్టికల్చర్ అధికారి గౌసియా బి, రాంపురం పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటరమణ లు మండలంలోని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించబడ్డారు.

ప్రభుత్వ సేవలు ముంగిటకు..

ఆసుపత్రిలోనే పెన్షన్ పంపిణీ

కనేకల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకు తీసుకువెళ్తూ మానవత్వాన్ని చాటుకున్న సచివాలయ సిబ్బంది మరోసారి ప్రశంసలు అందుకున్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని లబ్ధిదారురాలు మల్లేశమ్మ అనారోగ్యంతో కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన సచివాలయ సిబ్బంది, డిప్యూటీ ఎంపీడీవో షేక్ షా వలి, ఇంజనీరింగ్ సిబ్బంది మరియు షేక్ ముజ్జు కలిసి ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా మార్చి నెలకు మంజూరైన పెన్షన్ మొత్తాన్ని ఆమెకు నేరుగా అందజేశారు.ప్రభుత్వ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలన్న సంకల్పంతో అధికారులు చూపుతున్న చొరవను స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు మల్లేశమ్మ ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వం మారినా మారని ఉద్యోగుల, ఉపాధ్యాయుల బ్రతుకులు

ఎ పి టి ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటసుబ్బయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య

శింగనమల ఏప్రిల్ 02 ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శింగనమల మండల శాఖ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతోంది అయినా ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాలు జీవితాల్లో మార్పు మాత్రం శూన్యంగా కనిపిస్తోంది. డి ఏ లు లేవు, ఐ ఆర్ లేదు, పి ఆర్ సి నియామకం కుడా లేదని, ఉపాధ్యాయ సంఘాలుగా ప్రశ్నించిన నిరసన ధర్నాలు చేసిన ప్రభుత్వంలో కదలిక లేదు పైపెచ్చు ఒకటవ తేదీ జీతం ఇస్తున్నాము కదా అన్న ప్రభుత్వ పెద్దల మాటలు గత పాలకుడి విధానాలనే సుతిమెత్తగా అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇదే కొనసాగితే ఇప్పటికే 12వ పి.ఆర్.సి మూడు సంవత్సరాలు ఆలస్యమైంది. అసలు పాలకులు చెప్తున్నా సంక్షేమ ప్రభుత్వంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు ఉన్నారా లేదా అనే సందేహం వస్తుంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ఉద్యోగులు ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించాలి గత పది సంవత్సరాలుగా ఉద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రోడ్ మ్యాప్ ప్రకటించాలి లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్తో కలిసి వచ్చే సంఘాలతో మరింత తీవ్రమైనటువంటి ఉద్యమకారాచరణను రూపొందిస్తుందని తక్షణం ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నారాయణరెడ్డి, మధు సూదన్, బాల నల్లప్ప, వెంకట్ రాముడు నాయక్ రామకృష్ణ, వరదప్ప, రామ మోహన్, ఉషారాణి, నాగ సుధా, రవి నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆహుతి అయిన మామిడి చెట్లు

శింగనమల ఏప్రిల్ 02 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో మట్లగొంది తిరుపతయ్యతోటకు బుధవారం రాత్రి నిప్పు అంటుకొని కంచెకు అనుకొనిఉన్న మామిడి. సపోటా. టెంకాయ చెట్లు దగ్ధమైనట్లు తోట యజమాని తిరుపతయ్య తెలిపారు. కష్టపడి ఇన్నాళ్ల పెంచిన మొక్కలు కాలిపోవడంతో ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తనకుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

విజి-రాంజీ పథకంపై అవగాహన కార్యక్రమాలు

గార్లదిన్నెలో విజి-రాంజీ పథకం కింద పనుల కోసం దరఖాస్తు పత్రాలు అందుకున్న కార్మికులు, అవగాహన సమావేశంలో పాల్గొన్న దృశ్యం

గార్లదిన్నె, ఏప్రిల్ 02,ప్రభాతవార్త

వీజీ రాంజీ పథకంపై కార్మికులకు అవగాహన కల్పించేందుకు గార్లదిన్నె మండలంలో అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. గ్రామాల్లో గ్రూపుల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి, పథకం ద్వారా సంవత్సరానికి 125 రోజుల ఉపాధి కల్పన, రోజుకు రూ.307 కూలి చెల్లింపు విధానం గురించి వివరించారు.ఈ సందర్భంగా పనులకు దరఖాస్తు చేసే విధానం, ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు, ఈకేవైసీ పూర్తి చేయడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రతి గ్రూపుకు దరఖాస్తు పత్రాలను అందజేసి, పనులకు తప్పనిసరిగా హాజరుకావాలనిసూచించారు.ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో వడదెబ్బ నివారణకు పనులు చేసే సమయాలు, పని గంటలపై కూడా అవగాహన కల్పించారు. చేసిన పనికి కొలతల ఆధారంగా వారం వారీగా చెల్లింపులు, అలాగే ప్రతి 15 రోజులకు కూలి డబ్బులు జమ అవుతాయని ప్రభుత్వం మార్గదర్శకాలను వివరించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్మికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పని కోసం దరఖాస్తుచేసుకోవాలని, అలాగే కొత్త పనుల గుర్తింపులో రైతులు కూడా ముందుకు రావాలని అధికారులు కోరారు.

సంజీవులు కుటుంబానికి అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

ఆర్థిక సహాయం అందిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకుడు దాసరి వెంకటరమణ

శింగనమల ఏప్రిల్ 02 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నమట్ల గొంది గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంజీవరాయులు ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న నాగులగుడ్డం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి వెంకటరమణ గురువారం నియోజవర్గ సమన్వయకర్త సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు చిన్నమట్ల గొంది గ్రామానికి వెళ్లి సంజీవులు కుటుంబ సభ్యుల్ని పరామర్శించి. పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవులు మృతి పార్టీకి తీరని లోటు అన్నారు ఆ కుటుంబానికి అన్ని విధాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్ సీపీ నాయకులు భాస్కర్ రెడ్డి .గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్. అనంతగిరిరెడ్డి. మాజీ డీలర్ ఆది .చిన్నమట్ల పొంది మాజీ సర్పంచ్ నాగలింగరాజు. తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సర్పంచుల పదవీకాలం

అమడగూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సర్పంచుల పదవీకాలం గురువారంతో ముగిసింది. దీంతో అమడుగూరు మండల పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా చీకిరేవులపల్లి, గుండువారిపల్లి, కొట్టువారిపల్లి పంచాయతీలకు లోకనాథ్ రెడ్డి, పులుకుంటపల్లి, తుమ్మల, అమడుగూరు పంచాయతీలకు రాజశేఖర్, చిన్నగానపల్లికి మద్దిలేటిరెడ్డి, మహమ్మదాబాద్కు ఎంఇఒ-1 ఎస్.జిలాన్బాషా, కసంద్రంకు ఎంఈఓ-2 ఎం.సంపూర్ణ, జెకె పల్లికి వ్యవసాయాధికారి వెంకటరమణాచార్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు.

జడ్పీ సీఈఓగా బాధ్యతలుచేపట్టిన నాగరాజు నాయుడు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సీఈఓగా బాధ్యతలు చేపడుతున్న నాగరాజు నాయుడు

జిల్లా పరిషత్ ఇన్చార్జ్ సీఈఓగా నాగరాజు నాయుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. జడ్పీ సీఈఓగా సుధ్యాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టి పదవీ విరమణ చేయడంతో సీఈఓ పోస్టు ఖాళీ ఏర్పడింది. దీంతో జిల్లా డిపిఓగా కొనసాగుతున్న నాగరాజు నాయుడుకు జడ్పీ సీఈఓగా అదనపు బాధ్యతలు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన గురువారం జడ్పీ సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

క్రీడా కోచ్ మృతి పట్లపలువురు సంతాపం

అనంతపురం సిటీ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

వంశీ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న శాప్ డైరెక్టర్, డిఎస్డిఓ

క్రీడా కోచ్ వంశీ మృతి పట్ల పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాస్కెట్ బాల్ కోచ్ వంశీ గుండె పోటు తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాప్ డైరెక్టర్ బొమ్మి నేని శివ, డిఎస్డిఓ మంజుళలతో పాటు పలువురు కోచ్లు, సిబ్బంది వంశీ నివాసానికి వెళ్లి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళుఎలు అర్పించారు. ఎందరో క్రీడాకారు లను అత్యున్నతంగా తీర్చిదిద్ది ఉన్నత భవిష్యత్తు ఉన్న వంశ్య అకాల మరణం బాధాకరమని వారు ఈ సందర్భంగా సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబీకులను ఓదార్చి ప్రభుత్వ పరంగా సాయం అందించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రోడ్డుపై తిరిగే వాహనాలను తనిఖీలు చేస్తున్న పోలీసులు

జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గురువారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. రోడ్డు సేఫ్టీ, ప్రజల భద్రత కోసం జిల్లాలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు.ప్రజల భద్రత పోలీసుల ప్రధాన ధ్యేయమన్నారు. నేరాలను అరికట్టడం, చట్ట ఉల్లంఘనలను నిరోధించడం కోసం జిల్లాలో వాహనాల తనిఖీలు ప్రతీరోజు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో లైసెన్స్, రిజిస్ట్రేషన్, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడిపినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రజలు పోలీసుల తనిఖీలకు సహకరించాలన్నారు. వాహన పత్రాలను ఎప్పుడూ వెంట ఉంచుకోవాలన్నారు. అలాగే అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ వ్యవస్థను ఏర్పాటు చేయాలి

- ఫోర్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ అధికార వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఫోర్టో (ఫోరమ్ ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్) చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ అంకాల్ కొండయ్య, రాష్ట్ర నాయకులు వెంకటరెడ్డి, బలివాడ ధనుంజయ్ రావు, విజయలక్ష్మి, గరికపాటి సురేష్, బోనెల రమేష్, శివానందరెడ్డి, బృంద బాన్ డొల్లె, మాగంటి శ్రీనివాస్ రావు, బీరప్ప, పెద్దన్న, చల్లగుండ్ల శ్రీనివాసరావు, రవీంద్ర నాయక్ ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు అనేక ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను సమర్థవంతంగా, పారదర్శకంగా మరియు నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించడానికి ఒక చట్టబద్ధమైన, బాధ్యతాయుతమైన వ్యవస్థ అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కన్వీనర్ గా ముగ్గురు సీనియర్ మంత్రులు, ఒక విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి, ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులు కలిగిన వ్యవస్థను ఏర్పాటుచేసి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ కమిటీ ఉద్యోగుల సమస్యలను ఆర్థిక మరియు ఆర్థికేతర అంశాలుగా విభజించి, వాటిని నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా సంబంధిత శాఖలకు మార్గదర్శకాలు జారీ చేయాలని సూచించారు. ప్రతి నెల మొదటి వారంలో కమిటీ సమావేశం నిర్వహించి, అన్ని వర్గాల ఉద్యోగుల ప్రతినిధుల నుండి వినతులు స్వీకరించి, సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. సాధారణంగా ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గం సమస్యలను నేరుగా ప్రభుత్వానికి చెప్పటం సాధ్యం కాదని వివరించారు. చట్టబద్ధమైన వ్యవస్థ ఉంటే ఆ వ్యవస్థ ద్వారా ప్రభుత్వానికి సమస్యలను చెప్పుకునే వెసులుబాటు ఉంటుందని విశదీకరించారు. ఈ వ్యవస్థ అమలులోకి వస్తే ఉద్యోగుల సమస్యలు వేగంగా పరిష్కారం అవడంతో పాటు, పరిపాలనపై నమ్మకం పెరిగి, ప్రభుత్వ-ఉద్యోగుల సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. సగం పైగా సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉందని ఉద్ఘాటించారు. కావున ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని విన్నవించారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

మంచినీరు పంపిణీ చేస్తున్న తహసిల్దార్ శేషారెడ్డి

శింగనమల ఏప్రిల్ 02 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రజలు తమ పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి నిత్యం అనేకమంది వస్తుంటారని వేసవికాలం ప్రారంభమైనందున ప్రజల దాహార్తి తీర్చేందుకే తహసిల్దార్ కార్యాలయం నందు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ మరియు వీఆర్ఓలు తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్కేయూ రెక్టార్గా అనిత నియామకం

అనంతపురం సిటీ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఎస్కేయూ రెక్టారుగా అనితను గురువారం నియమించారు. ఎస్కేయూ ఇన్చార్జ్ విసిగా కొనసాగిన అనిత, ఇటీవల నూతనంగా విసిగా జ్యోతిగా జ్యోతి కుమార్ నియమితులు కావడంతో ఆమె ఇన్చార్జ్ విసిగా వైదొలిగారు. దీంతో ఎస్కేయూ రెక్టారుగా ఆమెను విసి ఆదేశాలు మేరకు రిజిస్ట్రార్ రమేష్బాబు ఉత్తర్వులను జారీ చేశారు. నూతన రెక్టార్గా నియమితులైన అనితను పలువురు అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటం చారిత్రాత్మక ఘట్టం

- టిడిపి బిజేపి జనసేనపార్టీల శ్రేణుల వేర్వేరుగా విజయోత్సవ ర్యాలీలు

విజయోత్సవ ర్యాలీలో టిడిపి బిజేపి నాయకులు.

పామిడి, ఏప్రిల్ 02 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహం ముందు జనసేనపార్టీ విజయోత్సవ సంబరాలు

ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చు తూ కేంద్ర ప్రభుత్వం అమరావతికి చట్టబద్ధత కల్పించటం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర రాజదాని అమ రావతికి చట్టబద్ధత బిల్లుపై అటు లోక్సభ ఇటు రాజ్యసభలో ఆమోదం పొందటంతో గురువారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన టిడిపి బిజేపి శ్రేణులు పెద్దఎత్తున బాణాసంచాను పేలుస్తూ ఎన్టీఆర్ విగ్రహం వరకూ విజయోత్సవ ర్యాలీని నిర్వహించగా జనసేనపార్టీ నాయకులు రాత్రి అంబేద్కర్ సర్కిల్లో సంబరాలను జరిపుకున్నారు. ఈసందర్భంగా ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్కు ఒకే రాజదాని ఉంటుందని అది అమరావతి మాత్రమే అన్నారు. రాజదానిగా అమరావతికి గుర్తింపును తీసుకురావటంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ కీలకంగా వ్యవహరించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతికి చట్టబద్ధత కలించటంలో నిబద్ధతతో వ్యవహరించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ జింకల సంజీవకుమార్, పట్టణ కన్వీనర్ బొమ్మా మోహన, జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్రఫీ, పట్టణ కన్వీనర్ పఠాన్ ఖలందర్, నాయకులు పి.కొండాపురం రాజు, రామాంజనేయులు, వడ్డే ఆనంద్, ఓబుళాపురం వెంకటేష్, వంకరాజుకాల్వ లక్ష్మినారాయణ, హమాలీ గోపాల్, మోహన్రెడ్డి, జగన్గౌడ్, జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ, బిజేపి ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, ఆయాపార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

ఏపీఎస్పీడీసీఎల్ ఏడీఈ గా బాధ్యతలు చేపట్టిన కవిత

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఏడీఈ గా బాధ్యతలు చేపట్టిన కవిత

నగరంలో ఉన్న ఏపీ ఎస్పీడీసీఎల్ ట్రాన్స్కో కార్యాలయం నందు గురువారం ఏ డి ఈ గా కవిత బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న రామకృష్ణ ప్రమోషన్ మీద బదిలీ కాగా ఆయన స్థానంలో కవిత బాధ్యతలు చేపట్టారు. కమర్షియల్, టెక్నీషియన్ గా విధులు నిర్వహించాల్సి ఉంది. కర్నూల్ నుండి బదిలీపై వచ్చిన కవిత బాధ్యతలు చేపట్టిన వెంటనే కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల బొకేలు అందించారు. టెక్నికల్ , కమర్షియల్ సమస్యలు ఏమున్నా వెంటనే తమ నోటీసుకి తేవాలని ఆమె తెలియజేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ వెండర్లు కు ఎలాంటి టెక్నికల్ సమస్యలు వచ్చిన తమ దృష్టికి తేవాలన్నారు. అనంతపురం జిల్లా కరెంటు వినియోగదారులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తమ సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

బుక్కరాయసముద్రం గ్రామ పంచాయితీ ప్రజలకు ధన్యవాదాలు

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సర్పంచు పార్వతిని సన్మానిస్తున్న కార్మికులు

బుక్కరాయసముద్రం గ్రామ పంచాయితీ ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు సర్పంచు పార్వతి ధన్య వాదాలు తెలుపుతూ నాకు ఈ అవకాశం కల్పించిన వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నారై కో ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ కు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ పార్వతి మాట్లడుతూ 5 సంవత్సరాల పదవికాలంలో పంచాయితీ అభివృద్ధికి సహకరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారాని కృషిచేసిన వారందరి అభినందనలు తెలిపారు.అనంతరం పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు సర్పంచు పార్వతికి శాలవా బోకేలతో ఘనంగా సన్మానించారు.

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజదాని అమరావతి

- శింగనమల నియోజకవర్గం ఇన్చార్జి మురళీకృష్ణ

విలేకర్ల సమావేశంలో పాల్గొన్న జనసేన నాయకులు

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజదానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక నిర్ణయమని జనసేన పార్టీ శింగనమల నియోజకవర్గం ఇన్చార్జి సాకే మురళీకృష్ణ అన్నారు.గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లడుతూ 5 కోట్ల ఆంధ్రుల గుండెల్లో కొత్త ఆశ రేపిందని అన్నారు.అమరావతి పై ఇప్పుడు చట్ట ముద్ర పడిందని ఇక ఆ రాజదాని నుంచి ఒక్క ఇటుకకూడ ఎవరూ కదిలించలేరు,ప్రజల త్యాగాంతో నిర్మించిన రాజదాని ఎవరైనా నష్టం చేయాలని చూస్తే ప్రజలే సమాదానం చెప్తారు.ఇంతకాలం అమరావతి రైతులను మభ్యపెట్టి రాజదాని పై అప్రజాస్వామిక ప్రయోగాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మళ్లీ అధికారంలోకి రావడం కలలో కూడ జరగదన్నారు.ప్రజలు ఇచ్చినతీర్పు స్పష్టం అభివృద్ది రాజదాని అమరావతి తప్ప మరొకటి కాదు అని ఘూటుగా వ్యాఖ్యానించారు.విభజన బాధల నుండి ముందుకు వచ్చిన నవ్యాంధ్ర కి అమరావతి అజరామరమైన గేర్తు ఇది కేవలం నగరం కాదు ఆంధ్రులు ఆత్మగౌరవం మన్నారు.ఇక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం స్పష్టమైంది.అమరావతి నుంచి ప్రపంచం వైపుఅడుగులు వేయడానికి సమయం వచ్చేసింది.ప్రజల సూర్పిర్తితో రైతుల త్యాగాలతో నిర్మితమవుతున్న ఈ రాజదాని శాశ్వతంగా నిలుస్తుంది.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా కార్యదర్శి చొప్ప చంద్ర,మండల కన్వీనర్ ఎర్రిస్వామి,మార్కెట్ యాడ్ డైరెక్టర్ చొప్ప విజయలక్ష్మి తదితిరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూలులో బిల్ కలెక్టర్లదే కీలకపాత్ర

- డిపిఓ నాగరాజు నాయుడు.

- మెరుగైన పనితీరు కనబరిచిన పంచాయతీ అభివృద్ధి అధికారులకు, బిల్ కలెక్టర్ల కు సన్మానం

బిల్ కలెక్టర్లను సన్మానిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటి పన్నుల వసూళ్లలో క్షేత్రస్థాయిలో బిల్ కలెక్టర్ల పాత్ర కీలకమైనదని డిపిఓ నాగరాజు నాయుడు పేర్కొన్నారు. 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటి పనుల వసూలులో క్షేత్రస్థాయిలో నిర్దేశిత లక్ష్య సాధనకు రాష్ట్ర ప్రభుత్వ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మెరుగైన పనితీరు కనబరిచిన బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పర్యవేక్షించిన పంచాయతీ అభివృద్ధి అధికారులకు గురువారం అనంతపురం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివాకర్ అధ్యక్షత సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా డిపిఓ నాగరాజు నాయుడు, డి ఎల్డివో నాగ శివ లీల హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపిఓ నాగరాజు నాయుడు మాట్లాడుతూ ఇంటి పన్నుల వసూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు గతంలో ఎన్నడు లేని విధంగా ప్రత్యేక దృష్టి పెట్టి వంద శాతం వసూలు చేయాలని ప్రతిరోజు సమీక్షలు, సమావేశాలు ద్వారా ఆదేశాలను తమకు జారీ చేశారని, ఆ క్రమంలోనే తాము కూడా డివిజనల్ అధికారులు,ఎంపీడీవోలపై రోజువారిగా ఎప్పటి కప్పుడు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్రస్థాయిలో పిడిఓలు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లను సమన్వయం చేసుకొని మూడు నెలలుగా ఎంతో శ్రమించి కష్టపడడంతోనే పన్నుల వసూలలో మెరుగైన ఫలితాలు జిల్లా సాధించడం జరిగిందని తెలిపారు. సమిష్టి కృషితో అనంతపురం రూరల్ మండలంలో పన్నుల వసూళ్లలో ముందంజలో ఉండడం అభినంద నీయమని, మిగిలిన పెండింగ్ బకాయిలను కూడా వసూలు చేయాలని సూచించారు. డిఎల్డిఓ నాగ శివలీల, ఎంపీడీవో దివాకర్ మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటి పన్ను, ఇతర పన్ను లు దాదాపు రూ.8 కోట్లు వసూలు లక్ష్యం ఉండగా, దాదాపు రూ.6 కోట్లు వసూలు చేయడం జరిగిందని, గతంలో ఎన్నడూ అనంతపురం రూరల్ మండలంలో ఈ స్థాయిలో వసూలు చేయలేదని, ఇందుకోసం కష్టపడిన ప్రతి పిడిఓ, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనిచేసిన మెరుగైన పనితీరు వల్లేఅనంతపురం రూరల్, మండలం ముందంజలో ఉందని కొనియాడారు. అనంతరం ఇంటి పనులు వసూళ్ల కోసం ఫోన్ పే ద్వారా డబ్బు చెల్లించుకోవడానికి పంచాయతీలకు వచ్చిన స్కానర్లను అధికారులు ఆయా గ్రామపంచాయతీల పిడిఓ లకు అందజేశారు. అనంతరం ఇంటి పన్నుల వసూలలో మెరుగైన పనితీరు కనబరిచిన బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు, పిడిఓలకు మెమొంటోలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు వెంకట నాయుడు, శ్రీధర్ రావు,పంచాయతీ అభివృద్ధి అధికారులు ఫిదాయతుల్లా, సర్దార్ వలి, నరేంద్ర, మల్లికార్జున, గోవిందరాజులు, పద్మావతి, హైమావతి, రాఘవేంద్ర,వర్ల శంకర్, పవన్ కుమార్,సురేంద్ర, దివాకర్, మల్లికార్జున, రఘురాం,చరణ్ కుమార్,రవళి,హమ దకుమారి, హరి, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజదాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం పట్ల ఆందోత్సాహాలు

సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

భారత పార్లమెంట్ ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధతకు ఆమోదం తెలపడం పట్ల ఆనందోత్సవాలు వెళ్ళు వెత్తాయి. ఈ సందర్భంగా గురువారం ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపల్ పద్మశ్రీ అధ్యక్షతన కేక్ కోసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..అమరావతి రాబోయే రోజుల్లో ఒక సుందరమైన రాజధానిగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాజధానికి చట్టబద్ధత కల్పించడం అనేది ఆంధ్ర ప్రజలు అందరూ గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు, పాలన అధికారి రమణ, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తున్న ఉల్లికల్లు రంగారెడ్డి

శింగనమల ఏప్రిల్ 02 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గురువారం విద్యార్థులకు. ప్రజలకు టిడిపి నాయకుడు ఉల్లికల్లు రంగారెడ్డి మజ్జిగ. తాగునీరు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శ్రీ ఋషి శృంగ మహాముని జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం మొదలు పెడుతున్నట్టు తెలిపారు.ఎండ తీవ్రతలను దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు వారి తల్లిదండ్రుల సౌకర్యార్థం చల్లని నీరు మజ్జిగ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి రామ్ చరణ్ యాదవ్.సి. వెంకటేష్,ఎర్రముని, ఆంజనేయులు. వెంకట మునీంద్ర, గొల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఎంపి అంబికా లక్ష్మినారాయణకి ధన్యవాదాలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

టీచర్లు ఎదుర్కొంటున్న టెట్ సమస్యపై అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ పార్లమెంట్లో ప్రస్తావించడం పట్ల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నేతలు ఎంపికి కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి 24వ తేదీ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోణంకి అశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్ర, రెండు జిల్లాల సబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సెలర్లు, ఇతర ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు చేసిన ప్రాతినిధ్యాన్ని నేడు లోకసభలో తన ప్రసంగంలో పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ పార్లమెంట్లో ప్రస్తావించడం జరిగింది. ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా దేశంలో దాదాపు 30 లక్షల మంది ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న టెట్ సమస్యను పార్లమెంటు ముందు ఉంచిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణకి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

04ATP13_04ATP13.qxd 02-04-2026 PM 10:42 Page 1

ప్రజాదర్బార్ సమస్యల పరిష్కారానికి కృషి

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి

ప్రజా దర్బార్ కార్యక్రమంలో వినతులు స్వీకరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ,, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ప్రజా దర్బార్ లో వచ్చిన సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల ప్రజాసమస్యలపై ప్రజలు, నాయకుల నుంచి వినతి పత్రాలను మంత్రి పయ్యావుల కేశవ్ స్వీకరించారు. సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రిపయ్యావులకేశవ్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళు లాంటివని, ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తూ.. అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

మున్సిపాలిటీలో రూ.5 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం : మంత్రి సవిత

పెనుకొండ ఏప్రిల్ 1 ప్రభాతవార్త

పెనుకొండ మున్సిపాలిటీలో రూ.5కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం పెనుకొండ మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మంత్రి సవిత మాట్లాడుతూ నాయకులు ప్రతి వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. వార్డు పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను మంత్రి వివరిస్తూ, త్వరలోనే రూ.5 కోట్ల వ్యయంతో మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, తహసిల్దార్ స్వాతి,అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,టిడిపి నాయకులు త్రివేంద్రనాయుడు, బాబుల్ రెడ్డి, కురుబ నంజుండ, రామలింగ, ప్రభంజన్ స్వామి,చంద్రాయుడు, కృష్ణమూర్తి, మల్లికార్జున,అస్లాంభాష సౌకత్,దాదు, సీనియర్ నాయకులు రామకృష్ణ, జనసేన శ్రీదేవి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై అధికారులు కూటమి నాయకులతో చర్చిస్తున్న మంత్రి సవిత

విదురాశ్వర్థంలో వైభవంగా బ్రహ్మ రథోత్సవం

ప్రత్యేక అలంకరణలో మూలవిరాట్ , స్వామివారి పల్లకి తెస్తున్న భక్తులు

హిందూపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

హిందూపురం సమీపంలో ఉన్న కర్ణాటకలోని ప్రసిద్ధ క్షేతం విదురాశ్వర్థంలో బ్రహ్మ రథోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. యుగాల నాటి చరిత్ర కలిగిన ఈ ఆలయంలో బ్రహ్మ విష్ణు మహేశ్వరులు కొలువు దీరారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎక్కడా లేని రీతిలో లక్షలాది సంఖ్యలో నాగదేవతల ప్రతిమలు ఇక్కడ నెలకొల్పారు. కోరిన కోర్కెలు నెరవేరిన భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ నాగదేవతలను ప్రతిష్ట చేయడం ఇక్కడ ప్రసిద్ధి. ఎంతో మహిమాన్వితమైన ఈ ఆలయంలో జరుగుతున్న వేడుకల్లో స్వామివారి మూలవిరాట్లకు పంచామృత అభిషేకాలు విశేష పుష్పాలంకరణ చేశారు. ఎమ్మెల్యే పుట్ట స్వామి గౌడ్, గౌరిబిదనూరు మారుతీ అలయన్స్ నిర్వాహకులు భాను ప్రకాష్, తాసిల్దార్ అరవింద్ కుమార్, దేవాదాయ శాఖ అధికారి మల్లిస్వామి, పేష్కార్ కృష్ణమూర్తి, తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాలు మధ్య స్వామి వారి ఆలయం నుంచి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అశ్వత్థ నారాయణ స్వామి దేవతమూర్తులను భాను ప్రకాష్ తదితర భక్తులు పల్లకి పై మోసుకొని వచ్చి రథంపై ప్రతిష్ట చేశారు. అనంతరం గోవింద నామస్మరణ చేస్తూ భక్తులు రథాన్ని లాగారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

రథోత్సవం దృశ్యం

ఏడావులపర్తిలో కొనసాగుతున్న భాగవత సప్తాహ కార్యక్రమం

రాధాస్వామి ఆశ్రమానికి 5వ తేదీన మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి రాక

శ్రీ రాధా స్వామి ఆశ్రమంలో భాగవత సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం, ఏప్రిల్ 2(ప్రభాతవార్త)

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం ఎడావులపర్తి గ్రామంలో శ్రీ సద్గురు లక్ష్మణ స్వామి ఆశీర్వాదంతో శ్రీ సద్గురు రాధాస్వామి ఆశ్రమంలో శ్రీ భాగవత సప్తాహ కార్యక్రమానికి భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. నార్పల తిక్కయ్య స్వామి భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీ సద్గురు రాధాస్వామి ఆశ్రమం భక్తుల సహకారంతో గత కొన్ని రోజులుగా జరుగుతున్న భాగవత సప్తాహ కార్యక్రమం వచ్చే ఆదివారం ముగుస్తుంది. ఆదివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు తులసి రెడ్డి హాజరై ప్రజలు ఉద్దేశించి ప్రసంగిస్తారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నార్పల తిక్కయ్య స్వామి భాగవత భక్త సమాజం అధ్యక్షుడు తీగల నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు వేల్పుల శంకర్ రెడ్డి, పూజారి రాచమల్ల సాంబశివరెడ్డి, శ్రీ సద్గురు రాధాస్వామి ఆశ్రమం ముఖ్యులు సోమశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితర ఆశ్రమ భక్తులు దగ్గరుండి భాగవత సప్తాహ కార్యక్రమానికి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. భాగవతం సప్తహ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రెడ్డి, ఆర్. పి. మల్లారెడ్డి, కేశవరెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.



తాగునీటి సమస్య పరిష్కారంలో బాధ్యతగా పనిచేయండి

అధికారులకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు హెచ్చరిక

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రాయదుర్గం ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఈ సమస్యను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది విఫలమైనారని ఇకనుంచి అయినా బాధ్యతగా పనిచేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ కాల్వ శ్రీనివాసులు అధికారులను హెచ్చరించారు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో తాగునీటి సమస్యపై రెవ్యూ మీటింగ్ నిర్వహించారు నీటి ట్యాంకులో సమృద్ధిగా నీరు ఉన్న ప్రజలకు అందించడంలో అధికారులు విఫలమైనట్లు కనీసం పండగలు పోటు కూడా ప్రజలకు తాగునీరు అందించకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు ఇంత మంది సిబ్బంది ఉన్న కనీసం వారి వారి ప్రాంతాల్లో సమస్య ఎలా ఉందో పట్టించుకోకుండా అవగాహన లేకుండా పనిచేయడం ఏంటని చురకలాంటించారు అందుకే అందరూ కష్టపడి పనిచేసి తాగునీటి సమస్యను పరిష్కరిద్దామని అధికారులకి సూచించారు వ్యవస్థలు పనిచేసే అందరికీ మంచి పేరు వస్తుందని అధికారులు పనిచేయడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పనిచేసే వాళ్ళకే గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు తాగునీటి సమస్యకు విద్యుత్ సమస్య ఉందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తే వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడుతానని విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపిపట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి తెదేపా నాయకుడు గంటపాల హనుమంతు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి డిఇ సురేష్ బాబు ఏఈ నరసింహులు సిబ్బంది పాల్గొన్నారు

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

విద్యా హక్కు చట్టంలో సవరణలు చేయాలని కేంద్రాన్ని కోరిన ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

- పార్లమెంట్‌లో అంబికా లక్ష్మినారాయణ విజ్ఞప్తి

లోక్ సభలో మాట్లాడుతున్న అంబికాలక్ష్మినారాయణ

అనంతపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న టెట్ సమస్యపై గురువారం పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం దృష్టి తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తప్పనిసరిగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఉత్తీర్ణులు కావాలని, రెండు సంవత్సరాల్లోపు ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించని వారు తమ ఉద్యోగ అర్హతను కోల్పోతారని విద్యా హక్కు చట్టం ప్రకారం ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. దాదాపు 30 నుంచి 40 సంవత్సరాల అనుభవం కలిగిన సీనియర్ ఉపాధ్యాయులు కూడా ఇప్పుడు టెట్ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల వారి ఉద్యోగ భద్రతపై తీవ్ర ఆందోళన నెలకొంటోందని ఆయన పేర్కొన్నారు. అలాగే, విద్యా హక్కు చట్టం అమల్లోకి రాకముందే డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయని అంబికా లక్ష్మినారాయణ వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలంటే 2009 నాటి విద్యా హక్కు చట్టంలో తగిన సవరణలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కావున ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఈ కీలక సమస్యను కేంద్ర ప్రభుత్వం గమనించి, విద్యా హక్కు చట్టంలో అవసరమైన సవరణలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని లోక్‌సభ వేదికగా అంబికా లక్ష్మినారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

ఏపీకి రాజధాని లేకుండా చేసిన ప్రజా ద్రోహి జగన్

- అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతిచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి (ఫైల్ ఫోటో)

పుట్టపర్తి టౌన్ ఏప్రిల్ 02 ప్రభాతవార్త

కేంద్ర ఉభయసభల్లో చట్టబద్ధత బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం పొందుతూ ఏపీ రాజధాని అమరావతి అని ప్రకటించినందుకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి రఘునాథరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి,రాష్ట్ర ప్రభుత్వానికి అందుకు మద్దతు తెలిపిన ఉభయ సభ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏపీ రాజధాని అమరావతి ఈ రాష్ట్రంలోని 5 కోట్ల ప్రజల ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ రాజధాని అమరావతిగా కేంద్ర ఉభయసభల్లో చట్టబద్ధత బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం పొందినందుకు ఏపీ ప్రజల చిరకాలక కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో అమరావతిగా నిర్ణయిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్లో రాజ్యసభలో ప్రవేశ పెట్టడం వల్ల ఈరోజు అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లుకు ఆమోదం పొందడం తెలుగు ప్రజలుగా ఎంతో సంతోషిస్తూ గర్వపడుతున్నామన్నారు. అందుకు ప్రధాన కారకులైన ప్రధాని నరేంద్ర మోడీ ,హోం మంత్రి అమిత్ షా సహకారంతో సాధ్యమైందని పేర్కొన్నారు.ఏపీ రాజధాని అమరావతికి ఉభయసభల్లో మద్దతు తెలిపిన అన్ని పార్టీల సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపి కృతజ్ఞతలు తెలిపారు. వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అంటూ గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేసిన ప్రజా ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు మావిగన్ రాజధాని అంటూ జగన్ మానసిక స్థితి బాగాలేక పిచ్చి వ్యాఖ్యలు చేస్తూ ప్రజల్లో నవ్వుల పాలు అవుతున్నారని ఎమ్మెల్యే , మాజీ మంత్రి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంబరాలు ఢిల్లీలో కేంద్ర ఉభయసభల్లో చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందుతూ ఏపీ రాజధాని అమరావతిగా నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై పుట్టపర్తి నియోజకవర్గంలో కూటమి పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.నియోజవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో కూటమి పార్టీల సభ్యులతో కలిసి ర్యాలీలు నిర్వహించి టపాసులు కాలుస్తూ మిఠాయిలు పంచిపెట్టారు.

రాజధాని అమరావతికి పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించడంపై ఎమ్మెల్యే హర్షం

21 నెలల్లో రూ.4.39కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు అందజేశాం

- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఆంధ్రుల ఎన్నో సంవత్సరాల కల అయిన రాజధాని అమరావతికి రాజ్యసభలో చట్టబద్ధత కల్పించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..అమరావతి రాజధాని కల కేవలం కలగానే మిగిలి పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌లు అసెంబ్లీలో తీర్మానించి ప్రధాని నరేంద్రమోదీ సహకారంతో పార్లమెంట్‌లో బిల్లునుప్రవేశపెట్టి ఆమోదంపొందడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. 5 కోట్లు ఆంధ్రప్రజలు ఎన్నో సంవత్సరాలుగాఎదురుచూస్తున్న రాజధానికి నేడు చట్టబద్ధత లభించడం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేకమైన రోజుగానిలిచిందన్నారు. అమరావతి ఆంధ్రుల శాశ్వత రాజధానిగాస్థిర పడటం శుభ పరిణామం అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఆరోగ్య పరంగా ఇబ్బందులు తలెత్తే ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కింద రానటువంటి చికిత్సలకు వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హితోతకంగా సహాయం చేస్తున్నారన్నారు. వారం వారం లక్షల రూపాయలు అందజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో దాదాపు 4.39 కోట్లను లబ్ధిదారులకు అందజేశామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఇదొక రికార్డు అన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు రూ.41లక్షల చెక్కులను అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధి కిందసహాయం చేసినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నియోజకవర్గ ప్రజలతరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కమనీయం శ్రీరంగనాథుని కళ్యాణం

- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

- అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం

శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

తాడిపత్రి మండలంలోని ఆలూరులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి కళ్యాణం గురువారం కమనీయంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయ కమిటీ వారు, అర్చకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం మంగళవాయిద్యాల నడుమ, సుగంధపుష్పాలతో శాస్త్రోక్తంగా వేదపండితులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మ, కిరణ్‌స్వామిలు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. హాజరైన భక్తులకు ఆలూరులో, ఆలూరుకోనలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. మధ్యాహ్నం స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదట ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి రథంపై పుంచి వేలాది భక్తుల నడుమ రథోత్సవాన్ని నిర్వహించారు. రథోత్సవంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు, పెద్దలు, వృద్ధులు రథం లాగేందుకు ముందుకు వచ్చారు. ఉత్సవానికి హాజరైన వారు రథంపై పూలు చల్లుతూ శ్రీరంగనాథస్వామి గోవిందా అంటూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గోవిందనామస్మరణతో వీధులు మారుమ్రోగాయి. ఎండవేడిమి నుండి భక్తులకు ఇబ్బంది కలగకుండా కోనలో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. రథోత్సవం సందర్భంగా రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలూరు గ్రామ పెద్ద తిరుపాల్‌రెడ్డి, ఆలయ సిబ్బంది కాశీ, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన తినుబండారాలు, గాజుల అంగళ్లు భక్తులతో కిటకిటలాడాయి.

అమరావతికి చట్టబద్ధ గుర్తింపు లభించడం పట్ల హర్షం

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 02, ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధ గుర్తింపు లభించిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. అమరావతిలో ఖిఅమర జ్యోతిఖి వెలిగించిన సమయానికే, జిల్లాలోని ప్రతి ఇంటి ముందు మహిళలు ముగ్గులు వేసి, దీపాలు వెలిగించి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడం జరిగిందన్నారు. సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం కల్పిస్తూ, ప్రభుత్వ అధికారులు తమ ఫోన్లలో ఒకే రకమైన డిస్‌ప్లే పిక్చర్ ను వినియోగించారన్నారు. ఈ చారిత్రాత్మక విజయంలో భాగస్వాములైన ప్రజలందరికీ కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, డిఆర్ఓ విజయసారధి, ఏపీ సక్సేన, సివిల్ సప్లై ఆఫీసర్ వంశీ కృష్ణ రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, పుట్టపర్తి తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

అమరావతి" ఆకృతిలో వెలిగించిన దీపాల వద్ద కేక్ కట్ చేస్తున్న జిల్లా కలెక్టర్, చిత్రంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు.

ఇంగ్లీష్ పరీక్షకి 321మంది గైరహాజరు

జి కృష్ణప్ప డీఈవో

కొత్తచెరువు ఏప్రిల్ 2 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ రెండో తేదీ వరకు ప్రశాంతంగా జరిగాయని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష లు నిర్వహణ చాలా పకడ్బందీగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాఫీగా ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది రంజాన్ పండగ సందర్భంగా మార్చ్ 21వ తేదీ జరగవలసిన ఇంగ్లీష్ పరీక్ష ఏప్రిల్ 2వ తేదీ 107 పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగింది ఇంగ్లీష్ పరీక్షకి జిల్లా వ్యాప్తంగా21674 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా వారిలో21353 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 321 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్షకి గైరహాజరయ్యారు జిల్లావ్యాప్తంగా పది పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయని డీఈవో తెలిపారు పది పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ఏసి లాజర్ ఏడి లు వై వి మోహన్, శ్రీనివాసరావు డిసి ఈ బి సెక్రటరీ గోపాల్ డీఈవో కార్యాలయ సిబ్బంది సమగ్ర శిక్ష కార్యాలయ సిబ్బంది సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలు నిర్వహించారు సిఎస్, డీవో ఇన్విజిలేటర్లు ఏర్పాటు వరకు అన్ని సవ్యంగా రాయని పలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు పది పరీక్షలు సాఫీగా జరగడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు డీఈవో తెలియజేశారు.